కార్మిక హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేసిన ఏఐటీయూసీ

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మిరమణ

విశాలాంధ్ర-విజయనగరం: దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ఏఐటీయూసీ పనిచేసిందని, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం, ప్రజలందరికీ స్వేచ్ఛా సమానత్వం కావాలంటూ ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఎఐటియుసికి ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. ఏఐటియుసి 106 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కార్మికులకు ఎఐటియుసి అనుభంద సంఘాల మిత్రులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవాలు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు ఏఐటియుసి కార్మికులకు నిత్యం అండగా ఉంటుందన్నారు.

పిఏసిఎస్ ఉద్యోగులపై డీసీఓ, సీఈవో కక్షపూరిత వైఖరి విడనాడాలి...

- పిఏసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పిఏసిఎస్ ఉద్యోగులపై జిల్లా సహకార అధికారి (డిసిఓ), సెంట్రల్ బ్యాంక్ సీఈవో కక్షపూరిత వైఖరి విడనాడాలని పిఏసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పికామేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక అమర్‌భవన్‌లో యూనియన్ జిల్లా అధ్యక్షులు రెడ్డి సత్యారావు అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు పి.కామేశ్వరరావు మాట్లాడుతూ విజయ నగరం డిసిసిబి పరిధిలో సుమారు 95 పిఏసిఎస్ లు ఉన్నాయని, వీటిలో ప్రస్తుతం సుమారు 300 మంది శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులుగా ఉన్నారన్నారు. జిల్లాలో ఉన్న సొసైటీల కంప్యూటరీకరణ, ధాన్యం కొనుగోలు, ఎరువుల పంపిణీ ,రుణములు తదితర రైతులకు అవసరమైన అన్ని సేవలలో వీరు పని చేస్తున్నారన్నారు. దీనిలో అనేకమంది ఉద్యోగులకు సంవత్స రాల తరబడి జీతాలు లేవన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి ఇన్సూరెన్స్, హెచ్ఆర్ పాలసీ ప్రకారం జీతాలు, దానికి సంబంధించిన డీఏ, హెల్త్ ఇన్సూరెన్స్, కారుణ్య నియామకాలు లేవన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా విధులు నిర్వహిస్తున్న వీరికి డిసిఓ, డిసిసిబి సీఈవో ఏదో ఒక నెపంతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇటువంటి పరిస్థితి రాష్ట్రంలో ఎక్కడా లేదన్నారు. వీరు పెట్టిన ఇబ్బందులు తట్టుకోలేక ఇప్పటికే ఇద్దరు ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. వెంటనే దీనిపై సంబంధిత అధికారులు స్పందించాలన్నారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి ఉద్యోగుల సమస్యలపై గత మూడు సంవత్సరాలుగా అనేకసార్లు డిసిసిబి సీఈఓ కు వినతి పత్రాలు సమర్పించిన ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ ఆన్లైన్ ఆడిట్లో జిల్లాకు రాష్ట్రవ్యాప్తంగా మొదటి స్థానం తీసుకువచ్చిన ఘనత ఉద్యోగులకే దక్కిందన్నారు. వెంటనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నం చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాము నాయుడు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ డి నారాయణరావు, ట్రెజరర్ కెవి సత్యనారాయణ, గిరిబాబు ,ఆర్వీజి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సమన్వయం, అధికారుల అప్రమత్తతతో జిల్లాపై పెద్దగా ప్రభావం చూపని మొంథా

- జరిగిన నష్టంపై నివేదిక వెల్లడించిన జిల్లా అధికారులు

విశాలాంధ్ర-విజయనగరం: అధికారులు ముందస్తు జాగ్రత్తల తో పాటు జిల్లా కలెక్టర్ అలుపెరగని కృషి, పక్కా ప్రణాళిక, యంత్రాంగాన్ని సమన్వయంతో నడిపించడం ఇలా అనేక విధాలుగా అధికారులు పరుగులు పెట్టడంతో మొంథా తుఫాను విజయనగరం జిల్లాను ఏమీ చేయలేకపోయింది. తుఫాను తీవ్రత ఎక్కువగా ఉందని ప్రభుత్వం ఆదేశించడం మొదలు కలెక్టర్ ఎస్.రాంసుందరరెడ్డి పటిష్ట చర్యలను చేపట్టారు. ఎన్నడూ లేని విదంగా అధికంగా కంట్రోల్ రూంలను సైతం ఏర్పాటు చేసారు. జిల్లా అధికారుల దాటికి మొంథా తుఫాను వెనకడుగు వేసినట్లుగా పరిస్థితిలు మారిపోయాయి. మొంథా తుఫాను కారణంగా జిల్లాలో భారీ నష్టాలు ఉంటాయనే అనుమానంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. 21మండలాలకు తుఫాను ప్రభావం ఉంటుందని గుర్తించి ఆయా మండలాలలోని 68 గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే తుఫాను దాటికి జిల్లాలో 3812 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లుగా ప్రాథమికంగా సమాచారం తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 166 ఇళ్లు నష్టపోయినట్లుగా నివేదిక వెల్లడించారు. ఇంత తుఫాను ప్రభావంలో సైతం ఎటువంటి ప్రాణ నష్టాలు లేకుండా జాగ్రత్త పడ్డారు. ఎక్కడకక్కడ హెచ్చరికలను జారీ చేసారు. మరోవైపు ప్రమాదాల కలిగిన ఇళ్ళల్లో ఉన్నవారిని పునరావాస గృహాలకు తరలించారు. జిల్లాలో 36 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి భోజన వసతి సదుపాయాలను కల్పించారు అలాగే పునరావాసం

కలెక్టర్ ప్లానింగ్ అదిరింది..

జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందరరెడ్డి తీసుకున్న చర్యలు, తుఫానును ఎదుర్కొనడానికి అమలు చేసిన ప్రణాళిక తుఫానును సులువుగా ఎదుర్కొనేందుకు ఉపయోగపడింది. అధికారులను శెలవులు లేకుండా ఆయా మండలాలలో రాత్రి సమయాలలో సైతం ఉంచారు. తుఫాను కంట్రోల్ రూంలను 24గంలూ పనిచేసేలా చేసారు. నదులు ఉప్పొంగే ప్రాంతాలలో రెడ్ అలెర్ట్ ప్రకటించి జాగ్రత్తలు తీసుకున్నారు. పూర్తిగా మత్స్యకార గ్రామాలపై దృష్టిసారించడమే కాకుండా జిల్లా అధికారులను, మండలాల ప్రత్యేకాధికారులను పరుగులు పెట్టించి అనుకున్నది సాధించారు. చివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడతోనే శభాష్ అనిపించుకున్నారు.. దటీజ్ మన కలెక్టర్..!

సర్దార్ ఏ150 యూనిటీరన్ కార్యక్రమంలో సీతం ఎన్ఎస్ఎస్ యూనిట్

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : భారత ప్రభుత్వ యువ జన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ - విజయనగరం జిల్లా పరిపాలన విభాగం ఆధ్వర్యంలో భారత దేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని సర్దార్ ఏ150 యూనిటీ రన్ నిర్వహించింది. పోలీస్ బ్యారక్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం నుండి ఉదయం 8:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు నేతృత్వంలో ప్రారంభమైంది ఏపీ ఎమ్.ఎస్.ఎమ్.ఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు.విశిష్ట అతిథులుగా విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి ఎస్పి ఎ.ఆర్. దామోదర్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు.యూనిటీ రన్ సర్దార్ పటేల్ ఆశయాల స్ఫూర్తితో జాతీయ సమైక్యత ఐక్యత సందేశాన్ని ప్రచారం చేసింది.అలాగే ఎన్.సతీష్‌కుమార్, జేఎన్టీయూ గురజాడ విజయనగరం ఎన్.ఎస్.ఎస్ జిల్లా నోడల్ అధికారి, ఎన్.వి.సత్యనారాయణ రాజు సీతం కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్, సీతం కళాశాలకు చెందిన వాలంటీర్లు ర్యాలీలో పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -గజపతినగరం: గజపతినగరంలో నీళ్ల ట్యాంక్ ఆవరణలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పురం అప్పారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పతాకావిష్కరణ గావించి ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ పార్టీ చేసిన సేవలను కొనియాడారు. 1920 అక్టోబర్ 30న యూనియన్ స్థాపించారని కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన ఘనత ఏఐటీయూసీదే అని అన్నారు. కార్మికుల, ప్రజల పక్షాన ఏఐటియుసి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎస్ నారాయణరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ ఛైర్మన్‌ను కలిసిన గుర్ల వైసీపీ మండల ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర-గుర్ల: జడ్పీ కార్యాలయంలో శుక్రవారం.జడ్పీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) ను నూతనంగా నియామకమైన గుర్ల మండల వైకాపా పార్టీ ఉపాధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ ఉపాధ్యక్షులైన అట్టాడ అప్పలరాజు, పతివాడ భాస్కర్ రావు కు పార్టీకి కష్టపడి పనిచేసి, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని వారికి సూచించారు.వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు ఉన్నారు

కోమటిపల్లి గ్రామానికి చెందిన 63 కుటుంబాలు, ఒక వార్డు మెంబరు ఎమ్మెల్యే బేబి నాయన సమక్షంలో టిడిపి లో చేరిక

విశాలాంధ్ర-బొబ్బిలి : నియోజకవర్గ పరిధిలోని బొబ్బిలి మండలం, కోమటిపల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ప్రెసిడెంట్ మాజీ కోఆపరేటివ్ అధ్యక్షులు ఆవాల తిరుపతిరావు ద్వారా 10 కుటుంబాలు, 4వ వార్డు గ్రామ పంచాయతీ మెంబరు వెలమల పెదఅప్పలనాయుడు, రెల్లివీధికి చెందిన 53 కుటుంబాలు గొట్టాపు సత్యనారాయణ లు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సమక్షంలో శుక్రవారం బొబ్బిలి కోట లో తెలుగు దేశం పార్టీలో చేరారు.రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి మరియు ఎమ్మెల్యే బేబీనాయన నియోజకవర్గం లో చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి తమను టీడీపీ వైపు ఆకర్షించిందని అన్నారు. టిడిపి పార్టీ లో చేరిన వారికి ఎమ్మెల్యే బేబి నాయన టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అండగా ఉండాలని ప్రతిపక్ష పార్టీ విమర్శలు ఖండించాలని పిలుపునిచ్చారు.

రక్తదానం చేసి వేరొకరికి ప్రాణదాతగా నిలవాలి : డిఎస్పి రాఘవులు

విశాలాంధ్ర-చీపురుపల్లి : ప్రతి పౌరుడు రక్తదానం చేసి వేరొకరికి ప్రాణదాతగా నిలవాలని చీపురుపల్లి డి.ఎస్.పి ఎస్ రాఘవులు పిలుపునిచ్చారు. ఈ రోజు చీపురుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణ లో పోలీస్ అమరవీరులు సంస్మరణ పక్షోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు... రక్తదాన శిబిరాన్ని డిఎస్పిఎస్ రాఘవులు ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది అధికారులు స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదాతలను డిఎస్పి ఎస్ రాఘవులు సీఐ శంకర్రావు తదితరులు అభినందించారు. కార్యక్రమంలో చీపురుపల్లి సబ్ డివిషనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్.రాఘవులు, చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకరరావు గరివిడి చీపురుపల్లి సబ్ ఇన్స్పెక్టర్లు గవర్నమెంట్ డాక్టర్స్ రక్తదాతలను ప్రశంసించారు. ఎన్‌వీఎన్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది 30 మెంబెర్స్ కాలేజీ స్టూడెంట్స్ 60. మెంబెర్స్ గ్రామాలకు చెందిన యూత్ 36 మెంబెర్స్ పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి. ఎస్ రాఘవులు మాట్లాడుతూ రక్తం దానం చేయడం వలన అపద లో ఉన్నవారికి సహాయం చేయడం అవుతుందా అన్నారు. కార్యక్రమంలో సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ దామోదరావు తదితరులు జరిగింది.

మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ఎమ్మెల్యే అదితి పరిశీలన

విశాలాంధ్ర-విజయనగరంఫోర్ట్: విజయనగరం నియోజకవర్గం మొంథా తుఫాన్" కారణంగా నష్టపోయిన ప్రాంతాలను విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రత్యక్షంగా పరిశీలించారు. ముందుగా ఆమె విజయనగరం మండలం, కొండకరకాం గ్రామంలోని వరి పంట పొలాలను సందర్శించి, తుఫాన్ వల్ల జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ, వారికి ఎదురైన ఇబ్బందులు, పంట నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు.తరువాత విజయనగరం పట్టణం 11వ డివిజన్‌లోని అశోక్‌నగర్ ప్రాంతంలో తుఫాన్ కారణంగా దెబ్బతిని కూలిపోయిన 10 ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే , బాధిత కుటుంబాలతో మాట్లాడి, వారికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పాలవలస యశస్వి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గంటా రవి, పాల్గొన్నారు. స్థానిక ప్రజలు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్.కోట నియోజకవర్గం లో 718.95 ఎకరాల్లో మేర పంట నష్టం : ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ఎస్ కోట నియోజకవర్గంలో718.95 ఎకరాల్లో మేర పంట నష్టం తుఫాన్ కారణంగా నష్టం జరిగిందని ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు అందించిన నివేదిక ప్రకారము నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఈ పంట నష్టం జరిగిందని ఆమె తెలిపారు. జామి మండలంలో 20 గ్రామా లో 335 మంది రైతులకు సంబంధించి 412 ఎకరాలు, కొత్తవలస మండలంలో 19 గ్రామాల్లో 146 మంది రైతులకు సంబంధించి 90.2 ఎకరాలు, ఎస్ కోట లో 10 గ్రామాల్లో 98 మంది రైతులకు గాను 70.5 ఎకరాలు, ఎల్ కోట మండలంలో 16 గ్రామాల్లో 137 మంది రైతులకు గాను 66.65 ఎకరాలు, వేపాడ ఏడు గ్రామాల్లో 69 రైతులకు గాను 80 ఎకరాలు పంట నష్టం వాటిల్లినట్లు ఆమె తెలిపారు. అలాగే స్థానిక తహసీల్దర్ కార్యాలయంలో తుఫాన్ కారణంగా పునరావాస కేంద్రాల్లో తాత్కాల్కంగా ఆశ్రమం పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3000/లు ప్రత్యేక సహాయం 49 మంది కుటుంబాలకు మండల కేంద్రంలోని నివాసముంటున్న బాధితులకు నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు మాజీ జడ్పిటిసి సభ్యులు కరెంట్ లో ఈశ్వరరావు, ఏఎంసి డైరెక్టర్ పొట్ట శ్రీను, తహసిల్దార్ కోరాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా కూటమి

విశాలాంధ్ర-వేపాడ: మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు అండగా నిలుస్తున్నారని చిరంగవరపుకోట ఎమ్మెల్యే కోల లలిత కుమారి అన్నారు. మండల కేంద్రం వేపాడ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి చేతుల మీదుగా తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తుఫాన్ ప్రభావిత కుటుంబాలు రిలీఫ్ క్యాంపుల్లో ఉన్నవారికి ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సాయం కింద ప్రతి కుటుంబానికి రూ.3వేలు చొప్పున ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. అలాగే బియ్యం, పప్పు, నూనె, పిండి వంటి అవసరమైన సరుకులు ఉచితంగా అందించబడతాయని అన్నారు. తుఫాన్ కారణంగా జీవనోపాధి దెబ్బతిన్న మత్స్యకారులకు 50 కిలోల బియ్యం, ఇతర కుటుంబాలకు 25 కిలోల బియ్యం, అలాగే రెడ్‌గ్రామ్ దాల్ 1 కిలో, పిండి 1 కిలో, నూనె 1లీటర్,1కిలో ఉల్లిపాయలు, 1కిలో,బంగాళదుంపలు 1కిలో చక్కెర చొప్పున పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, పీఏసీఎస్ డైరెక్టర్ గుంటపల్లి దేముడు నాయుడు, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ,మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, సర్పంచ్ శానాపతి అప్పా రావు, నాగిరెడ్డి ముత్యాల నాయుడు,భోజంకి లక్ష్మణ్ రావు, నిరుజోగి బంగారు నాయుడు,నిరుజోగి దాలి నాయుడు, మాస్టర్ గోగాడ జగన్నాధం నాయుడు జనపురెడ్డి శ్రీను, దెక్క దేముడు నాయుడు,గొంప రమణ,చల్లా వెంకటరావు,గొర్లె నాగరాజు,గోకేడ సత్యం,శానాపతి గణేష్,గొర్రిపోటు రాము,జాగరపు రాము,యూనిట్ ఇంచార్జ్ గొర్రిపోటు శేఖర్, జనసేన నాయకుడు జొన్నపల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కి చుక్కలు చూపించిన మత్స్యకార మహిళలు

తుఫాన్ బాధితుల సాయం పంపిణీపై మహిళల ఆగ్రహం పరిస్థితులు అదుపు చేయలేని పోలీసులు వెను తిరిగిన ఎమ్మెల్యే ఎమ్మెల్యేతో ఆడుకుంటున్న అధికారులు, ప్రత్యర్థులు.

విశాలాంధ్ర-పూసపాటిరేగ : తుఫాన్ బాధితుల సాయం పంపిణీ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి బెంబేలెత్తి పోయారు. పూసపాటిరేగ మండలంలోని కోనాడ గ్రామంలో శుక్రవారం మత్స్యకారుల ఆగ్రహానికి గురయ్యారు.తుఫాన్ బాధితులు, మత్స్యకారులకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, నిత్యవసర సరుకుల పంపిణీ కోసం ఎమ్మెల్యే కోనాడ గ్రామానికి చేరుకోగా, అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్రామంలో సుమారు 600 మత్స్యకార కుటుంబాలు ఉన్నా, కేవలం 27 కుటుంబాలకు మాత్రమే పంపిణీ చేస్తారనే సమాచారం తెలిసి మహిళలు ఆగ్రహంతో అడ్డుకున్నారు. మీకు ఓట్లు వేసి గెలిపించింది మేమే, కానీ మీరు వైఎస్సార్‌సీపీ నాయకులు చెప్పినవారికే ఇస్తున్నారు" అంటూ మహిళలు ఎమ్మెల్యేపై విరుచుకు పడ్డారు. ప్రభుత్వం గుర్తించిన వారికే పంపిణీ చేస్తున్నానన్న ఆమె వివరణ మత్స్యకారులను మరింత ఆగ్రహానికి గురి చేసింది. వాగ్వివాదం తీవ్రరూపం దాల్చడంతో పోలీసులు జోక్యం చేసుకున్నా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో ఎమ్మెల్యే లోకం మాధవి వెళ్లిపోయారు. గ్రామస్థులు మాట్లాడుతూ . "మునుపటి తుఫాన్లలో అందరికీ సాయం అందేది. ఇప్పుడు మాత్రం వైసిపి నేతల సూచనలతో కొద్దిమందికే సరుకులు ఇచ్చారు. ఓట్లు వేసి గెలిపించుకున్న తర్వాత మమ్మల్ని విస్మరించడం దారుణం" అని మండిపడ్డారు.మాజీ సర్పంచ్ భూలోక స్పందిస్తూ "మత్స్యకారుల ఆవేదన సరైనదే. తమకు సహాయం ఇవ్వమన్న వారిని టీడీపీ వాళ్లు గందరగోళం చేస్తున్నారనడం ఎమ్మెల్యేకు తగదు. ప్రజల సమస్యలు వినకపోవడం ప్రజా ప్రతినిధి ధర్మానికి విరుద్ధం" అన్నారు.తరువాత మండల టీడీపీ నాయకులు, మత్స్యకారులతో కలిసి ఎంపీడీవో రాధిక, కలెక్టర్‌లను కలసి కోనాడలోని ప్రతి మత్స్యకార కుటుంబానికి సాయం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దేనికి. భోగాపురం సిఎస్డిటి మురళి మాట్లాడుతూ "మత్స్యకారుల వినతిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం కోనాడ గ్రామంలోని 590 కుటుంబాలకు సాయం మంజూరు చేసింది" అని వివరించారు.

కార్మికవర్గం పై బీజేపీ చేస్తున్న దాడిని అడ్డుకోవడమే లక్ష్యంగా ఏఐటీయూసీ పోరాటాలు

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్
- ఘనంగా ఏఐటీయూసీ 106 వ వ్యవస్థాపక దినోత్సవం



విశాలాంధ్ర విజయనగరం టౌన్ : భారతదేశ కార్మికవర్గ పోరాటాల్లో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయుసి) ది ఒక మహోజ్వల పోరాట చరిత్ర "విదౌట్ ఎఐటియుసి హిస్టరీ దేర్ ఈజ్ నో ఇండియన్ వర్కింగ్ క్లాస్ మూమెంట్" అని ఈ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి మహాసభల్లో సౌహార్దం సందేశాలు ఇస్తూ వాడిన మాటలు అక్షర సత్యాలు, ఎదకోసి, ఎగదోసి అన్న చందాన ఎన్నో పోరాటాలు, ఎన్నో మైలురాళ్ళు 105 ఏళ్ళ సుదీర్ఘ పోరాటంలో అడుగడుగునా దర్శనమిస్తాయని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బుగత అశోక్ తెలియచేశారు. ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవాలను శుక్రవారం విజయనగరం ఎఐటియుసి జిల్లా సమితి ఆధ్వర్యంలో విజయనగరం పి.డబ్ల్యూ.మార్కెట్ లో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఏఐటీయూసీ జెండా ఎగురవేసి ర్యాలీ నిర్వహించారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం ప్రజలందరికీ, స్వేచ్ఛా, సమానత్వంతో పాటు కార్మికవర్గ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా దేశంలో ఎన్నో పోరాటాలు నడిపిన చరిత్ర ఏఐటీయూసీ కి మాత్రమే ఉందన్నారు. నేడు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రములో కూటమి ప్రభుత్వాలు కార్మికుల హక్కుల పై మునుపెన్నడూ లేని రీతిలో దాడులు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కలగా ఉన్న కార్మిక చట్టాలు మార్పు పైన మోడీ ప్రభుత్వం ప్రధాన దృష్టిని కేంద్రీ కరించిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగాలను పరిరక్షించేందుకు, కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని బుగత అశోక్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెల్ల సూర్యనారాయణ, పతివాడ శ్రీను, మజ్జి చిన్న, గనివాడ సురేష్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూర వాసు, కార్మికులు పాల్గున్నారు.

సమాన పనికి సమాన వేతనానికై ఏఐటియుసి నిర్విరామ పోరాటం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శుక్రవారం ఉదయం ఎ.పి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఎఐటియుసి జెండాను జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రంగరాజు, బుగత అశోక్‌లు కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ జాతీయోద్యమంలో కార్మిక, సామాజిక అజెండాను గట్టిగా ముందుకు తేవడంలో ఎఐటియుసి చేసిన కృషి గొప్పదని కొనియాడారు. శ్రమదోపిడీ లేని శ్రామిక రాజ్యస్థాపన కోసం గత 105 ఏళ్లుగా పోరాడుతున్న దేశంలో ఏకైక కేంద్ర కార్మిక సంఘం ఎఐటియుసి మాత్రమే అని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి జలగడుగుల కామేష్, ఉపాధ్యక్షులు తుపాకుల శ్రీను, దళాయి శ్రీను, సహాయ కార్యదర్శి కళ్యాణం శ్రీను, చిరంజీవి కమిటీ సభ్యులు సుధ, బూర వాసు మరియు కార్మికులు పాల్గొన్నారు.

రాజాంలో ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాజాం: దేశ స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని చైతన్యం చేసి, బ్రిటిష్ పాలనను ముగించడంలో కీలక పాత్ర పోషించిన దేశంలోని మొట్టమొదటి కార్మికసంఘం ఏఐటీయూసీ అని జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ తెలిపారు. 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజాం పాత బస్టాండ్‌లోని మోటార్స్ వర్కర్స్ యూని యన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ నాయకత్వం హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలకంఠేశ్వర యాదవ్ మాట్లాడుతూ "కార్మికులను దోపిడీ చేసే కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తోంది. బ్రిటిష్ కాలంలోలా రోజుకు 15 గంటలు పని చేయించి శ్రమను తినేయాలనే విధానానికి కార్పొరేట్ శక్తులకు లోబడుతూ ప్రభుత్వం పని చేస్తోంది. ఇది కార్మిక వర్గం పట్ల ద్రోహం."అని తీవ్రంగా విమర్శించారు. "ఎనిమిది గంటల పని దినం మా సాధించిన హక్కు.దాన్ని కాపాడడానికి ఏఐటియుసి ముందుండి పోరాడుతుంది." కార్మికులు విభజించకుండా అందరూ ఐక్యం గా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కనకరాజు, తౌడు, కృష్ణ, కార్మిక సంఘం ప్రతినిధులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధంకండి

విశాలాంధ్ర-బొబ్బిలి: దేశ స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని చైతన్యం చేసి అగ్ర భాగాన నిలబడి బ్రిటిష్ సామ్రాజ్య వాదులను ఇండియా నుండి తరిమికొట్టడంలో కీలక పోరాట భూమిక పోషించిన మొట్టమొదటి కార్మిక సంఘం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్మిక సంఘం ఏఐటియుసి 1920 అక్టోబర్ 31న ఏర్పడిందని నాటి నుండి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై హక్కుల సాధన కై ప్రజా పోరాటాలు చేసిన ఘనత ఏఐటీయూసీ కే దక్కిందని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సెక్రటరీ మునకాల శ్రీనివాస్ అన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణం జండా మహల్ సెంటర్ లో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మునకాల మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా కార్మిక రైతు ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తు దేశ సంపదను, కార్మిక శక్తిని సామ్రాజ్యవాదులకు మల్టీ నేషనల్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో జూట్ మిల్లులు. ఫెర్రోయెల్లోస్ కంపెనీలు మూతపడడం వలన వేలాది మంది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని. ఎన్నికల ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో తీవ్రంగా విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జిల్లాలో సరైన పరిశ్రమలు లేక ఎంతో నైపుణ్యత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం ఇతర దేశాలకు వలస రాష్ట్రాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పరిశ్రమంలో మహిళా కార్మికులకు ప్రత్యేక మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. ఏఐటీయూసీ పట్టణ నాయకులు వై బాబ్జి. సూరి. సత్యనారాయణ. రామారావు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ బోను రవికుమార్. రామారావు తదితరులు పాల్గొన్నారు

సిరిదేవిపురంలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో సిరిదేవిపురము గ్రామంలో సర్పంచ్ దేవర అప్పలనాయుడు ఆధ్వర్యంలో కాలువ పూడికతీతలతో పాటు, కాలువల్లో బ్లీచింగ్ జల్లారు. తుఫాన్ అనంతరము శుక్రవారం గ్రామంలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఈ పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో , కార్యదర్శి కంది వెంకటరమణ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధతో భవిష్యత్‌లో గణనీయమైన మార్పులను సంతరించుకోనున్న తరగతి గది

-లెండి కాన్ఫరెన్స్ లో జె ఎన్ టి యు గురజాడ ఉపకులపతి వి. వి. సుబ్బారావు

విశాలాంధ్ర -డెంకాడ:లెండి కళాశాలలో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటింగ్ టెక్నాలజీలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎల్ ఓ టి), డేటా అనలిటిక్స్ పై మూడు రోజుల అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిథి గా పాల్గొన్న జేఎన్‌టియు జీవి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వి. సుబ్బా రావు సాదరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభలో మాట్లాడుతూ వివిధ పారిశ్రామిక విప్లవాలను గురించి వివరిస్తూ నేటి సమాజంలో టెక్నాలజీ పాత్ర గణనీయమైన మార్పులను తీసుకొచ్చినదని అన్నారు. అదే విధంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విజ్ఞానకేంద్రాలుగా మారి తరగతి గదులన్నీ గ్లోబల్ వేదికలౌతాయని అన్నారు. అందుకు ధీటుగా విద్యా వ్యవస్థను తయారు చేయడానికి ఇటువంటి కాన్ఫరెన్స్ లు ఉపయోగ పడతాయని చెప్పారు. ప్రిన్సిపల్ డా. వి.వి. రామా రెడ్డి జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను స్వాగతిస్తూ, తమ కళాశాల పరిశోధన, కలబోత అభ్యాసంలో నిబద్ధతతో వున్నదని వెల్లడించారు. ఆయన ప్రసంగంలో, లెండి రాబోయే సాంకేతిక సవాళ్లకు అవసరమైన నైపుణ్యాలు, దృక్పథాన్ని విద్యార్థులకు అందించడంపై సిద్ధంగా ఉంచేందుకు వివిధ కార్యక్రామాలను నిర్వహిస్తుంటామని చెప్పారు. ఈ అంతర్జాతీయ వేదికలు విద్యారంగ పురోగతికి, కొత్త ఆలోచనలు, విస్తృత దృశ్యాలను కలిపి, ఏ ఐ డేటా అనలిటిక్స్ రంగాల్లో వొచ్చే మార్పులను స్వాగతిస్తున్నాయి.ఈ కార్యక్రమం అక్టోబర్ 30 నుండి నవంబర్ 1 వరకు నిర్వహించబడుతున్న లో కీలక ప్రసంగాలు, టెక్నికల్ సెషన్లు, వర్క్‌షాప్‌లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. కార్యక్రమానికి ప్రిన్సిపల్ వి.వి. రామా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వి. అంజిరెడ్డి మరియు డా. హరిబాబు తమిళనేని, 'డీన్-ప్లేస్‌మెంట్స్' జి. ప్రకాశ్ బాబు, 'డీన్-డా. బి.వి.ఎస్. ఆచార్యులు, 'డీన్-కే వై . వసంత్, మరియు వివిధ విభాగాధిపతులు ం డా. కె. సుబ్బరామయ్య, డా. సతీష్ పుజారి, డా. రామారావు, డా. రాజేంద్ర, డా. డి. నరేష్, డా. వి. ప్రసాద్, శ్రీ పి.జె. వర్మ, డా. పి.డి. శైలజాు పాల్గొన్నారు. వారి సమక్షం కార్యక్రమానికి ప్రత్యేక ఆదరణను కలిగించింది. వారు పాల్గొన్న ప్రతిభను అభినందించారు, నూతన ఆవిష్కరణలకు, పరిశోధన అభివృద్ధికి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

రైతుని కోలుకోలేని దెబ్బతీసిన మొంథా తుఫాను భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: రాష్ట్రంలో ఇటీవల వచ్చిన మొంథా తుఫాను ప్రభావంతో రైతుల కష్టార్జితం కరిగి కన్నీరై పారిందని ఆంధ్రప్రదేశ్ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నెలరోజుల నుండి విడవకుండా అడపా దడపా కురుస్తున్న వర్షాలకు భారీ తుఫాను తోడై రైతులకు, ముఖ్యంగా వ్యవసాయమే జీవన ఆధారంగా బ్రతికే కౌలు రైతులకు కన్నీళ్ళు మిగిల్చిందని రాష్ట్ర వ్యాప్తంగా వరి, పత్తి,మొక్కజొన్న, మినుము, పెసర, సజ్జ, మిరప, అరటి, బొప్పాయి, పసుపు, చెరకు, కూరగాయలు నేల మట్టమైపోయాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత అంచనాల మేరకు 25 జిల్లాల్లో 396 మండలాల్లో 2320 గ్రామాల్లో పంటలు నష్టపోయినట్టు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని 2.5 లక్షల ఎకరాల్లో వరి దెబ్బె తిందని భీశెట్టి అన్నారు,వ్యవసాయంలో 829 కోట్లు,ఉద్యానం లో 39.99 కోట్లు నష్టం వాటిల్లినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసిందని నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరగతిన తగిన చర్యలు తీసుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలని భీశెట్టి డిమాండ్ చేశారు మొంథా తుఫాను వలన ప్రాణ,ఆస్తినష్టం తీవ్ర స్థాయిలో జరగకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అద్భుతమైన టెక్నాలజీ నీ అందిపుచ్చుకుని పోలీసు,రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ,రవాణా శాఖ,గ్రామ సచివాలయ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసాయని రాష్ట్రంలో దాదాపు 1270.11 కోట్ల మత్య్ప సంపద మొంథా తుఫాను ప్రభావంతో నష్టం జరిగినా మత్యకారుల కుటుంబాల ప్రాణాలు కాపాడటంలో ప్రభుత్వం విజయం సాధించిందని అన్నారు,కేంద్ర ప్రభుత్వం కూడా వెంటనే రాష్ట్రానికి ఆర్థిక సహాయం చెయ్యాలని భీశెట్టి కోరారు,ఈ సమావేశంలో లోక్ సత్తా నగర అధ్యక్షుడు తాట్రాజు రాజారావు,కార్యదర్శి పి.ఎల్. ఎస్. రాజు, పౌర వేదిక నాయకులు జలంత్రి రామచంద్ర రాజు,పిడకల ప్రభాకరరావు, తుమ్మగంటి రామ్మోహన్ రావు,ఇప్పలవలస గోపి,యాగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో గ్లోబల్ వెల్నెస్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో స్థానిక శంకరమఠం సమీపంలో అందరికీ ఆరోగ్యం పంచాలని ఉద్దేశంతో గ్లోబల్ వెల్నెస్ సెంటర్ శుక్రవారం జనసేన పార్టీ నాయకులు పాలవలస యశస్విని చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ఆరోగ్య రక్షణ ప్రధాన ధ్యేయంగా గ్లోబల్ వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించమని ప్రోపరేటర్ ఝాన్సీ శంకర్రావు తెలియజేశారు.ఈ గ్లోబల్ వెల్ నెస్ సెంటర్‌లో షేక్ కౌంటర్, కాష్ కౌంటర్, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం జనసేన నాయకులు అవనపు విక్రం చేతులు మీదుగా చెకప్ కౌంటర్లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో వెల్‌నెస్ 23 సెంటర్లు ఉండగా 24 సెంటర్ ను ప్రారంభించడం.ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. పట్టణ ప్రజలంతా ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్నెస్ సెంటర్ ట్రైనర్ రామ్ దంపతులు, సంతోషం టీవీ మేనేజింగ్ డైరెక్టర్ సంతోషి కుమారి, ప్రముఖ వెల్ నెస్ ట్రైనర్లు న్యూట్రిషన్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

కంచరాం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునికి ప్రతిష్టాత్మక అవార్డు

విశాలాంధ్ర-రాజాం: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో విశేష కృషి చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంచరాం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పొందూరు వేణుగోపాల్ మాస్టర్ కి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్ (సిడిసి) రామభద్రపురం, విజయనగరం జిల్లా సంస్థ ప్రకటించింది.విద్యార్థులను శాస్త్రీయ ప్రయోగాల ద్వారా అన్వేషణాత్మక అధ్యయనానికి ప్రోత్సహించటం, శాస్త్ర ప్రదర్శనల్లో పాఠశాలను నిలిపిన విధానం, గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ విద్యార్థుల్లో సైన్స్ పై ఆసక్తి పెంచడం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేస్తున్నట్లు సిడిసి ప్రతినిధులు తెలిపారు.ఈ అవార్డు నవంబర్ 9వ తేదీన విశాఖపట్నంలో జరిగే కార్యక్రమంలో ప్రదానం చేయబడనుంది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి.వి. వసంతకుమార్, పాఠశాల కార్యదర్శి మజ్జి మదన్ మోహన్, ఉపాధ్యాయ వర్గం మరియు కంచరాం గ్రామస్థులు వేణుగోపాల్ మాస్టర్ కి శుభాకాంక్షలు తెలిపారు.

కాలువలపై అక్రమ స్లాబులు కఠిన చర్యలు తప్పవు

సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్

విశాలాంధ్ర-రాజాం : మురుగు నీరు మరియు వర్షపు నీరు స్వేచ్ఛగా కాలువలలోకి వెళ్లే ఏర్పాటు ఉండాల్సిన చోట, అనుమతులు లేకుండా కాలువలపై స్లాబులు వేసి నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్న యజమానులపై సానిటరీ ఇన్స్పెక్టర్ చేగొండి ప్రసాద్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అక్రమంగా వేయబడిన ఈ స్లాబుల కారణంగా మురుగు నీరు నిల్వలై దుర్వాసనతో పాటు దోమల పెరుగుదల, ఆరోగ్య సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే విధంగా కాలువలను మూసివేసిన యజమానులపై ప్రజారోగ్య చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, అవసరమైతే నిర్మాణాలను తొలగించే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "కాలువలు మీ వ్యక్తిగత స్థలం కాదు ం వెంటనే అక్రమ స్లాబులు తొలగించండి. లేకపోతే కేసులు నమోదవుతాయి."సానిటరీ ఇన్స్పెక్టర్ చేగొండి ప్రసాదు తెలిపారు.

సివిల్ రైట్స్ కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర -తెర్లాం: మండలం లో సివిల్ రైట్స్ లో భాగంగా శుక్రవారం కునాయవలస లో అధికారులు వచ్చి ఎస్సీ ఎస్టీ మీటింగ్ నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హేమంత్ కుమార్, తెర్లాం ఎస్ఐ సాగర్ బాబు, గ్రామ సర్పంచ్ బోడెల విజయబాబు, మాజీ ఎం పి టి సి సత్యం నాయుడు, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సర్పంచ్ మండల రెవెన్యూ పరిశీలకులు కృష్ణ మూర్తి, గ్రామ రెవెన్యూ అధికారి హాజరైయ్యారు. ఎస్ సి కమ్యూనిటీ హాల్ గురించి మరియు గతంలో మంజూరు చేసిన గృహాల గురించి రిపేరు, గ్రాంటు మంజూరు చేయమని సర్పంచ్ కోరి ఉన్నారు.

గోడ కూలి వృద్ధ మహిళ మృతి

ఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు

విశాలాంధ్ర- విజయనగరం ఫోర్ట్: విజయనగరం నియోజకవర్గం, అక్టోబర్ విజయనగరం పట్టణం 38వ డివిజన్ గోకపేటలో విషాద ఘటన చోటుచేసుకుంది. గోడ కూలిన ఘటనలో రెయ్యి సన్యాసమ్మ (74 సంవత్సరాలు) అనే వృద్ధ మహిళ మృతిచెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. తర్వాత బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ప్రభుత్వం దృష్టికి ఈ ఘటనను తీసుకువెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. స్థానికులు ఎమ్మెల్యే స్పందనను అభినందిస్తూ, తక్షణం స్పందించి తమకు ధైర్యం చెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పైలా మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ప్రైవేటు కరణకు వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో చినబంటుపల్లి పంచాయతీ మధుర గ్రామం సింగవరం గ్రామాల్లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా వైసీపీ శ్రేణులు సంతకాల సేకరణ చేశారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఎండగట్టారు. పేదలకు వైద్యం అందించాలని స దుద్దేశంతో ఈ మెడికల్ కళాశాలలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్మిస్తే తెలుగుదేశం ప్రభుత్వం వ్యాపార దృక్పథంతో మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేయడము ఎంతవరకు సమంజసం అని అన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారని,తక్షణమే మెడికల్ కళాశాలలు ప్రభుత్వం ఆధీనంలోనే నడపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, పప్పల కృష్ణమూర్తి, చిన్న బంటుపల్లి వైఎస్ఆర్ నాయకులు పల్లి కృష్ణమూర్తి నాయుడు,లెంక త్రినాధ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల వెంటనే పరిష్కరించండి

విశాలాంధ్ర -తెర్లాం: మండలం లో మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు చెప్పుకోవడానికి వస్తే అందుబాటులో ఉండని ఎంఈఓ, మండలంలో మధ్యాహ్నం భోజన కార్మికులకు వేతనాలు బకాయి మెస్ బిల్లులు పెంచకపోవడం, ప్రతినెల మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు చెప్పుకోవడానికి సమావేశం మండలంలో ఏర్పాటు చేయాలి కానీ ఎంఈఓ ఆ పని చేయడం లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. శంకర్రావు మండల సిఐటియు నాయకులు సింగిరెడ్డి గోపాలు అన్నారు. మధ్యాహ్నం భోజనం కార్మికులు అనేక కష్టాలకు నష్టాలు భరిస్తూ వేడి వేడి వంటలు చేస్తూ విద్యార్థులకు పెడుతున్నారని అన్నారు. అప్పులు చేసి వంటలు వండుతున్నారు వడ్డీలు భరించలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు కనీస వేతనం రోజుకి వంద రూపాయలు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. మధ్యాహ్నం భోజనం కార్మికులకు కనీస వేతనం 10000/- రూపాయలకు పెంచాలని మెస్ బిల్లులు విద్యార్థికి 10 రూపాయలకు పెంచాలని పైలెట్ ప్రాజెక్టుగా పార్వతీపురం మన్యం జిల్లాలో సెంటర్ కిచెన్లకు అప్పజెప్పే విధానం రద్దు చేయాలని ప్రతి పాతికమంది పిల్లలకు ఒక కార్మికురాలు ఉండే విధంగా అన్ని స్కూల్లో మధ్యాహ్న భోజన కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేస్తూ ఎం ఏ ఎస్ పి స్వాతి కి వినతిపత్రంఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సంఘం నాయకులు ఏ సత్యవతి, కే చూడామని, ఎన్ రాములమ్మ, స్కూలు ఆయా సంఘం రాము కార్మికులు పాల్గొన్నారు.

కెజిబివి పాఠశాలలకు ప్రాధాన్యతను పెంచాలి కె.విజయ గౌరి

విశాలాంధ్ర -గుర్ల:ఆడపిల్లలు చదువుకుంటున్న కస్తూరిబా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని యుటిఎఫ్ సీనియర్ నాయకులు, కెజిబివి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్ అన్నారు.తుఫాను సందర్భంగా గుర్ల కెజిబివిలో అస్వస్థతకు గురైన విద్యార్థినిలను పరామర్శించారు.ఈ సందర్భంగా విజయ గౌరి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లు ఎక్కువగా జరుగుతున్నాయని ,అవి జరగకుండా నివారించే ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగంను కోరారు. అస్వస్థతకు గురి అయిన విద్యార్థులను పరామర్శించి పిల్లలు బాగున్నారని అన్నారు.కెజిబిలకు ఏఎన్ఎంలులను, వార్డెన్లను, కంప్యూటర్ ఆపరేటర్లనునియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.కెజిబివి పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న బోధనా సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని,మినుము టైం స్కేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - విజయనగరం : నగరంలోని అయ్యన్నపేట, కామాక్షి నగర్, ఉడా కాలనీ ఫేస్ 4 ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి పనులను శు క్రవారం విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పరిశీలించారు. ఉడా కాలనీలో నిర్మించిన పాఠశాల ప్రహరీ గోడను, అయ్యన్నపేటలోని కాలువలను, కామాక్షి నగర్ లో సిసి రహదారిని పరిశీలించారు. అనంతరం పారిశుధ్య విధానాన్ని గమనించారు. అన్న క్యాంటీన్ సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.పలు డివిజన్ లలోనగరంలోని వివిధ ప్రాంతాలలో విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కాలువల్లో పూడికతీత మరియు లతల తొలగింపు కార్యక్రమాలను ముమ్మరం చేశారు. 16 వ డివిజన్ అశోక్ నగర్ లోనూ, గాజులరేగ గొల్ల వీధిలోను, హనుమాన్ నగర్ ప్రాంతాలలో నిరుపయోగంగా ఉన్న కాలువల్లో పూడికలను తొలగించి నీటి ప్రవాహానికి అడ్డంకుల లేకుండా చేశారు. అలాగే అయ్యన్నపేట కృష్ణుడి ఆలయం వెనక, వీటి అగ్రహారం లోనూ లతల తొలగింపు కార్యక్రమాలను ముమ్మరం చేశారు. లతలు రహదారులపై ఏపుగా పెరిగి పాదచారులకు వాహనదారులకు ఇబ్బంది కలిగించడంతో వాటిని తొలగించి వేసారు. అలాగే 2వ డివిజన్లో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. ఆయా ప్రక్రియలను స్థానిక కార్పొరేటర్ బండారు ఆనందరావు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. లతలు తొలగించాలని ఆదేశించిన పిమ్మట ఈరోజు ప్రత్యేక బృందాలు ఆయా ప్రక్రియలో నిమగ్నమయ్యారని చెప్పారు.

అండర్-17 వాలీబాల్ జట్టు రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరింది

విశాలాంధ్ర- విజయనగరం ఫోర్ట్: విజయనగరం జిల్లా అండర్-17 వాలీబాల్ జట్టు కొవ్వూరులో జరగబోయే స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరింది.నవంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించబడనున్న ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనేందుకు జట్టు సభ్యులు ఉత్సాహంగా పయనమయ్యారు.జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. వేంకటేశ్వరరావు జట్టును శు భాకాంక్షలతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శనతో విజయనగరానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులు, కోచ్‌లు మరియు క్రీడా శాఖ అధికారులు ఆటగాళ్లకు విజయాభినందనలు తెలిపారు.

పోలిపల్లి పరిధిలో 324 ఎకరాల భూముల పరిశీలన

- టాటా కంపెనీకి కేటాయింపుపై చర్చలు వేగం

విశాలాంధ్ర - భోగాపురం : విమాశ్రయ నిర్మాణానికి వేల ఎకరాలు రైతుల దగ్గర నుంచి తీసుకున్నారు. ఉన్న ఇంకాస్త భూమిని ప్రైవేట్ కంపెనీలకు దారాదత్తం చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంతర్జాతీయ విమానాశ్రయం శరవేగంగా నిర్మాణం జరుగుతున్నా నేపథ్యంతో భోగాపురం మండలంలో టాటా ఐ టీ కంపెనీ స్థాపనకు భూముల కేటాయింపు కోసం అధికారులు శు క్రవారం స్థల పరిశీలన చేపట్టారు.జాయింట్ కలెక్టర్ సేతు మాధవ్, ఆర్డీవో దాట్ల కీర్తి, స్థానిక రెవెన్యూ అధికారులుతో కలిసి పోలిపల్లి రెవెన్యూ పరిధిలోని 324 ఎకరాల భూములను పరిశీలించారు. అమనాం కూడలి సమీపంలో ఉన్న ఈ భూములు ఐటీ పరిశ్రమ స్థాపనకు అనుకూలంగా ఉన్నాయని టాటా కంపెనీకి చెందిన కంపెనీ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. మొదట నాతవలస టోల్గేట్ సమీపంలోని భూములనూ పరిశీలించాలని అధికారులు సూచించినప్పటికీ, భౌగోళికంగా అనువైన కారణాలతో పోలిపల్లి పరిధి భూములపైనే టాటా కంపెనీ మొగ్గు చూపించినట్లు సమాచారం. టాటా కంపెనీ 500 ఎకరాల భూములు కోరగా, ప్రస్తుతానికి 324 ఎకరాలను చూపించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ భూములు 1967లో మాజీ సైనిక ఉద్యోగులకు కేటాయించినవి. ఆ భూములు కొంతభాగం ఇప్పటికీ మాజీ సైనికుల ఆధీనంలో ఉండగా, మరికొంత భాగం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లినట్లు సమాచారం.. ఈ నేపథ్యంలో ప్రజలలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇలా ప్రతీ దానికి రైతులు భూములు తీసుకుంటే, రైతు బతుకేది ఎలా? అనే ప్రశ్న గ్రామాల్లో వినిపిస్తోంది.

దేశ ఐక్యతాయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

విశాలాంధ్ర - బొబ్బిలి : స్వతంత్ర భారత దేశ సమైక్యతా యోధుడు ,స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. శు క్రవారం కారుణ్య ఫౌండేషన్ కార్యాలయంలో వల్లభాయ్ పటేల్ 150 జయంతి నేపథ్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని కారుణ్య కార్యదర్శి సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ నిర్వహించారు. మొదటి హోమ్ మంత్రిగా స్వదేశీ సంస్థానాలను విలీనం చేసి దేశ సమైక్యత రూపశిల్పి గా ,ఐక్యతకు చిహ్నంగా నిలిచారన్నారు. సర్దార్ పటేల్ జీవితం ఆదర్శం అని అన్నారు కార్యక్రమంలో కారుణ్య సభ్యులు జి సిహెచ్ జి శర్మ, ఏ చిన్నారావు, కె రామ కృష్ణ, పి కృష్ణ మోహన్ తదితరాలు పాల్గొన్నారు.

"యూనిటీ రన్" లో పాల్గున్న 'శ్రీ సింహాగిరి పారామెడికల్, ఒకేషనల్ విద్యార్థులు'

విశాలాంధ్ర- విజయనగరం ఫోర్ట్:ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం యూనిటీ ర్యాలీని నిర్వహించారు.ఈ యూనిటీ ర్యాలీలో సింహాగిరి ఒకేషనల్ జూనియర్ కాలేజీ, సింహాగిరి కాలేజ్ ఆఫ్ పారామెడికల్ కరస్పండెంట్ సింహాగిరి పట్నాయక్ ఆధ్వర్యంలో సింహాగిరి కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గున్నారు.ఈ కార్యక్రమానికి రీజనల్ ఇంటర్ ఒకేషనల్ జూనియర్ కాలేజీల ఇన్స్పెక్షన్ అధికారి తవిటినాయుడు హాజరయ్యారుఈ సందర్భంగా పోలీస్ బ్యారెక్స్ వద్ద గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన,అనంతరం ఐక్యతా ర్యాలీను పోలీస్ బ్యారెక్స్ నుండి ప్రారంభించి పట్టంలో గల బాలాజీ జంక్షన్ వరకు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్.ఐ.ఓ తవిటినాయుడు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దేశ నిర్మాణం, సమగ్రత, సమైక్యత, అంతర్గత భద్రతకు ఎంతోపాటుపడి ఎన్నో విషయాల్లో కఠినమైన నిర్ణయాలతో సమగ్ర భారతావనిని నిర్మించిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఇటువంటి మహనీయుడు యువతీయువకులకు,భావితరాలకు ఆదర్శమని యూనిటీ రన్ లో పాల్గున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

అవసరమైన ప్రాంతాలలో వీధి దీపాలు ఏర్పాటు

నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం: నగరంలో అవసరమైన చోట్ల వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో ఇంజనీరింగ్ సిబ్బంది ఈ మేరకు వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఒకటో డివిజన్ హనుమాన్ ధ్యాన మందిర్ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలను అమర్చుతున్నారు. అలాగే మరమ్మత్తులకు గురైన వీధి దీపాలను సరి చేసేందుకు చర్యలు చేపట్టారు. అరకాల గడ్డ వీధి, కొత్త అగ్రహారం, కాళీఘాట్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేయిస్తున్నారు. అవసరమైనచోట్ల కొత్త విద్యుత్ లైట్లను అమర్చుతున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రజా అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా వీధి దీపాల మారమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే ప్రాధాన్యత క్రమంలో విద్యుత్ దీపాలను అమర్చుతున్నామన్నారు. అలాగే అవసరమైన చోట్ల విద్యుత్ స్తంభాలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు సౌకర్యాలను వినియోగించుకోవాలని చెప్పారు.

గుర్ల కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డా. కృష్ణప్రసాద్

విశాలాంధ్ర-గుర్ల: మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో జరిగిన విద్యుత్ ఘాతానికి ఐదుగురు విద్యార్థినిలు గురై నెల్లి మర్ల ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తరలించినట్లు వార్తా పత్రికల్లో వచ్చిన సమాచారానికి స్పందించి ఈరోజు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ కృష్ణ ప్రసాద్, గుర్ల కేజీబీవీ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఘాతానికి గురైన గదిని పరిశీలించారు. హాజరైన అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాల లో ఉన్న మొత్తం గదులను పరిశీలించారు. విద్యుత్ శాఖకు సంబంధించిన ఏఈ వారిని వివరాల అడిగి తెలుసుకున్నారు ఏ విధంగా షార్ట్ సర్క్యూటే జరిగిందో దానికి సంబంధించిన నివేదికను ఆయన కోరారు .ఇందులో భాగంగా హాస్టల్ భోజనశాలను వంటగదిలను ఆశ్రమ పాఠశాల స్కూల్ మొత్తము పరిశీలించి విద్యాలయంలో 260 మంది బాలికలు చదువుతుండగా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని వారిని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలని ఆశ్రమ పాఠశాలలో ఉన్న విద్యుత్తు వ్యవస్థ కు సంబంధించిన పరికరాలను వైర్లను వాటి యొక్క నిర్వహణ ఎందుకు పట్టించుకోలేదని మండిపడ్డారు. చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దారు పి ఆదిలక్ష్మి , విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నారమనాయుడు, విద్యుత్ శాఖ సేఫ్టీ మేనేజర్, కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపాల్ జానకి పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై ఎక్సైజ్ దాడులు

విశాలాంధ్ర-పూసపాటిరేగ : భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అనధికార మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ దాడులు కొనసాగిస్తున్నది. ఈ సందర్భంగా పూసపాటిరేగ మండలం చోడమ్మ అగ్రహారం గ్రామంలో సాబూరి ఫైవుడ్ దగ్గర ఒక మహిళా ఆసామిని 180 మిల్లీలీటర్ల చొప్పున ఆరు మద్యం బాటిళ్లతో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి. రవికుమార్ తెలిపారు. అనధికార మద్యం దుకాణాలు (బెల్ట్ షాపులు) నిర్వహించరాదని, వాటిని ప్రోత్సహించరాదని ఆయన హెచ్చరించారు. ఇటువంటి దుకాణాల గురించి సమాచారం ఉన్నవారు భోగాపురం ఎక్సైజ్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు. అధికార మద్యం దుకాణాల వద్ద మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని, బెల్ట్ షాపుల వద్ద మద్యం తీసుకోవడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేశారు.ఈ దాడుల్లో ఎస్సై చంద్రమోహన్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ ప్రతాప్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర-జామి :మండలంలోని కలగడ గ్రామం లోశుక్రవారం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిషత్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు , శృంగావరపు కోట నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదేశాలతో వైసీపీ పార్టీ మండల అధ్యక్షుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రైవేటీకరణ వల్ల జరగబోయే నష్టాలను వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీనేత, వైస్ ఎంపీపీ గేదల వెంకట్రావు,జిల్లా అర్ టీ ఐ విన్నింగ్ సుబ్రహ్మణ్యం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వార్షిక తనిఖీలు

ఎంఈఓ పి.బాల భాస్కరరావు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యా నాణ్యతను అంచనా వేసేందుకు మండల విద్యాశాఖాధికారి పి. బాల భాస్కరరావు వార్షిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా ఆయన వేపాడ, వల్లంపూడి ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలను పరిశీలించిన సందర్భంగా ఆయన ప్రార్థన కార్యక్రమం, పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, కిచెన్ గార్డెన్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల బోధనా సామర్థ్యాలను అంచనా వేసి తెలుగులో అభినయ గేయాలు,పదాలు చదవడం,రాయడం,ఇంగ్లీషులో రైమ్స్,వర్డ్స్, ఆల్ఫాబెట్స్ చదివించడం, గణితంలో అంకెలు, సంఖ్యలు, చతుర్విధ ప్రక్రియలు వ్రాయించడం వంటి అంశాలను పరిశీలించారు. తరువాత వర్క్‌బుక్స్, పాఠశాల రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థుల స్థాయి, తరగతి వారీగా విద్యా ప్రగతిపై సమీక్ష జరిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.రామసత్యం, ఎం.తాతంనాయుడు,ఆర్.శ్రీను, సిఆర్ఎంటి కె. రాంప్రసాద్, వై. వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉత్తరావల్లి గ్రామంలో తుఫాన్ పునరావాసన కేంద్రం లో వైద్య శిబిరము డాక్టర్ అజిత్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం అయింది. ఎం ఎల్ హెచ్ పి,ఏ ఎన్ ఎం ఎస్ ఆశా కార్యకర్తలు అందరూ తుఫాన్ తదనంతర పరిణామాలు దృష్టిలో ఉంచుకొని,ఫీవర్ సర్వే మలేరియా , డెంగ్యూ ,చికెన్ గినియా, వైరల్ ఫీవర్ మొదలగు కీటక జనిత వ్యాధులు పైన, నీరు, ఆహారం ద్వారా సంక్రమించు (నీళ్ల విరోచనాలు, జిగట విరోచనాలు, టైఫాయిడ్, గాస్ట్రోఎంటిరైటిస్, వాంతులు) వ్యాధుల పై ప్రతీ ఇంటింటి సర్వే నిర్వహించ బడినది ముఖ్యంగా త్రాగు నీటి వనరులు (ఓవర్ హెడ్ ట్యాంకులు, బోర్ వెల్స్) క్లోరినేషన్ జరిగే విధంగా సచివాలయం సిబ్బంది కి సూచించడమైనది. వీధి కాలువల్లో నీటి నిల్వ లేకుండా, పంచాయతీ కార్యదర్శి వారికి సూచించడమైనది. ప్రతీ ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగే విధంగాను, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా అవగాహన కల్పించడమైనది. తగు చికిత్స కొరకు అవసరమగు మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ప్రతీ ఒక్కరి వద్ద అందుబాటులో ఉంచడమైనది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తత్కాల్ ఫీజు రద్దు - విద్యార్థులపై ఆర్థిక భారం తొలగింపు

జేఎన్టీయూ గురజాడ ఉపకులపతి ఆచార్య వి.వి. సుబ్బారావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జేఎన్టీయూ గురజాడ సాంకేతిక విశ్వవిద్యాలయం విద్యార్థులపై ఉన్న అదనపు ఆర్థిక భారం తొలగించాలనే లక్ష్యంతో తత్కాల్ ఫీజును రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నూతన నిర్ణయం ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నవంబర్ 1వ తేదీ నుండి అమల్లోకి రానుంది. విశ్వవిద్యాలయ నూతన ఉపకులపతి ఆచార్య వి.వి. సుబ్బారావు మాట్లాడుతూ నేటి సాంకేతిక యుగంలో విశ్వవిద్యాలయ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు చేరవేయడం మా ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ దిశగా పలు సాంకేతిక సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నాం," అని తెలిపారు.ఇంతవరకు ధృవీకరణ పత్రాలు పొందేందుకు విద్యార్థులు తత్కాల్ సేవ కింద రూ.3000/- అదనపు ఫీజు చెల్లించాల్సి వచ్చేదని.ఇకపై ఎటువంటి అదనపు రుసుములు లేకుండా, విద్యార్థులు అవసరమైన ధృవీకరణ పత్రాలు 24 గంటల్లోపు ఆన్లైన్ ద్వారా పొందవచ్చు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని అనుసరించి త్వరలోనే ఈ సేవలను అందించేందుకు చర్యలు ప్రారంభించామని విద్యార్థి సౌలభ్యం, సమయపాలన, పారదర్శకత ప్రధాన ఉద్దేశం అన్నారుఈ సేవలను సమర్థవంతంగా అమలు చేయడానికి పరీక్షల మూల్యాంకన విభాగం ప్రత్యేక కృషి ప్రారంభించిందన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య జి. జయసుమ, మూల్యాంకన విభాగ సంచాలకులు ఆచార్య కె. బాబులు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా . ఆర్. గురునాథ, విశ్వవిద్యాలయ సాంకేతిక కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య ఆర్. రాజేశ్వరరావు, అడిషనల్ కంట్రోలర్ డా.బి. నళిని, డా.నీలిమా దేవి, శ్రీ ఆర్.డి.డి. శివరామ్, డా. ఏ. పాపారావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానిది పని తక్కువ... ప్రచారం ఎక్కువ...

వైసీపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు చిన్న శ్రీను



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కూటమి ప్రభుత్వానికి పని తక్కువ ప్రచారం ఎక్కువ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) అన్నారు శుక్రవారం ధర్మపురి వద్ద గల తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానిది పని తక్కువ,ప్రచారం ఎక్కువన్నారుఒకవైపున ప్రభుత్వ పెద్దలందరూ టెక్నాలజీని ఉపయోగించి తుఫాన్ ని ఎదుర్కొన్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని అధికారులను తుఫాను నష్టం గురించి అడిగితే ఇంకా అంచనా వేయలేదని అంటున్నారన్నారు వైఎస్ఆర్సిపి శ్రేణులను మా అధినేత జగన్ ముందుగానే అప్రమత్తం చేసి,పార్టీ శ్రేణులు,నాయకులు అందరూ ప్రజలకు అండగా నిలవాలని ఆదేశించారని,వారి ఆదేశాల మేరకు మేము,మా పార్టీ శ్రేణులు జిల్లాలో విస్తృతంగా పర్యటించి ప్రజలకు అండగా నిలవడం జరిగిందన్నారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మా అధినేత జగన్ జిల్లాలో తుఫాన్ వలన జరిగిన నష్టాన్ని,సహాయక చర్యలకు సంబంధించిన వివరాలను అడిగారని,మేము తుఫాన్ వలన జరిగిన నష్టాన్ని,పార్టీ తరఫున చేపట్టిన సహాయక చర్యలను వివరించడం జరిగిందన్నారు. గాలుల తీవ్రత పెద్దగా లేకపోయినా,అధిక వర్షపాతం వలన పంటలు తీవ్రంగాదెబ్బతిన్నాయని తెలియజేయడం జరిగిందన్నారు.జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి , పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి అందేలా కృషి చేయాలని వైయస్ జగన్ మమ్మల్ని ఆదేశించడం జరిగిందన్నారు. టెక్నాలజీని ఉపయోగించి తుఫాన్ ని తరిమేసామని ఒకవైపు ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని, వాస్తవ పరిస్థితులు చూస్తే లక్షల ఎకరాల పంటలు నీటిలో మునిగిఉన్నాయన్నారు. జిల్లాకు సంబంధించి వరి , మొక్కజొన్న , పత్తి, అరటి, బొప్పాయి, కాయగూరలు ఇలా అన్ని పంటలు తుఫాన్ దాటికి తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు.దీనిపై ప్రభుత్వ యంత్రాంగం సత్వరమే స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని పూర్తిగా అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరుతున్నామన్నారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రభుత్వమే భీమ సొమ్మును చెల్లించేదనిభీమా పరిధిలోని కి రాని రైతులకు ఇన్పుట్ సబ్సిడీని మా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇచ్చేది అన్నారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక పంటల భీమాను ఎత్తేసి రైతులకు కంటతడి మిగిల్చారన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి , వాటి ద్వారా రైతులకు విత్తనాల నుండి ఎరువులు సరఫరా , మద్దతు ధరతో పంటల కొనుగోలు వరకు అన్ని విధాలా రైతులకు అండగా నిలిచాం , క్రమం తప్పకుండా రైతు భరోసా పథకాన్ని అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శులు కెవివి సూర్యనారాయణ రాజు , నేక్కల నాయుడు బాబు ,జి ల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మూర్తి , వైస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సమావేశం ఆసుపత్రి సూపరింటెండెంట్ అధికారి డాక్టర్ గేదెల శశి భూషణరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకీ రోగుల సంఖ్య పెరుగుతున్నందున సామాజిక ఆరోగ్య కేంద్రం 50 పడకల ఆసుపత్రి నుంచి ఏరియా ఆసుపత్రి (100 పడకలు) గా అప్గ్రేడ్ చెయ్యుకు ప్రభుత్వానికి సిఫార్సు చేశామని,ఆసుపత్రిలో ఉన్న పాత భవనాలమరమ్మత్తులు.?ఆసుపత్రిలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయుట. ?బొబ్బిలిలో ఉన్న ఒకేషనల్ ట్రైనీ విద్యార్థులను, ప్రాక్టికల్ ట్రైనింగ్ కొరకు అనుమతి.ఆసుపత్రిలో ఆర్థో మరియు ఆప్తమాలజీ విభాగాలకు సంబంధించిన ఎక్విప్మెంట్ కొనుగోలు చేయుటకు ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు అనుమతి కొరకు. ఎక్స్ రే గదిలో ఉన్న యూపిఎస్ ఏలక్ట్రికల్ పరికరాల మరమ్మతులు ఆసుపత్రి సలహా సంఘం నిధుల ద్వారా చేయుటకు అనుమతించారు.అనంతరం, ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే బేబీనాయన ఆసుపత్రిని పరిశీలించి, మొదటగా అభివృద్ధి జరుపవలసిన విభాగాలను గుర్తించడం జరిగింది.. తదుపరి, ఆసుపత్రిలో ఉన్న రోగులు బంధువులతో మాట్లాడి సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో రవికుమార్ , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయపురెడ్డి సుగుణశీలరావు(భాను) , వెలగాడ వాసు , ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు..

లింగ నిర్ధారణ నిషేధంస్కానింగ్ వివరాలు ఇవ్వాల్సిందే

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. జీవన రాణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పిసి, పిఎన్‌డిటి చట్టం ప్రకారం లింగ నిర్ధారణ నిషేధించడం జరిగిందని, స్కానింగ్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేసి కార్యాలనికి ఇవ్వాల్సిందేనని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. జీవన రాణి స్పష్టం చేసారు. శుక్రవారం డిఎంహెచ్ఓ కార్యాలయం లో డిఎంహెచ్ఓ అధ్యక్షతన పి సి, పండట్ అమలుపై సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న 22 స్కానింగ్ సెంటర్లుతో పాటు ప్రైవేట్ ఆధ్వర్యంలో మరో 102 సెంటర్లు పనిచేస్తున్నాయని ఆయా కేంద్రాలు స్కానింగ్ వివరాలు అందించాలని, లింగ నిర్ధారణ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా స్కానింగ్ టారిఫ్ లను ప్రకటించాలన్నారు.స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌లు మరియు రేడియాలజీ యూనిట్ల కార్యకలాపాలపై మానిటరింగ్, రికార్డ్ నిర్వహణ, రిజిస్టర్ నవీకరణ వంటి అంశాలపై సమీక్ష చేపట్టారు. ప్రతి కేంద్రం తప్పనిసరిగా ఫార్మా ఎఫ్ సక్రమంగా నింపి సమర్పించాలని, నిరంతరం తనిఖీలు నిర్వహించి అవకతవకలు జరగకుండా చూడాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా సలహా కమిటీ సభ్యులు చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. దీపక్ కుమార్ ప్రజారోగ్య నిపుణులు, గైనకాలజిస్ట్ డా. జి. సుధ, ఎన్జీవో ప్రతినిధి జెకే దుర్గ, డిఐపిఆర్ఓ పి. గోవింద రాజులు, అదనపు డిఎంహెచ్ఓ డా. కె రాణి, ఉప డిఎంహెచ్ఓ డా. సూర్యనారాయణ, డెమో వి చిన్నతల్లి, ఎస్ ఒ గిరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఎస్సై వి.ఎన్ రాజు



విశాలాంధ్ర-వేపాడ: గ్రామాల్లో ఎక్కడైనా మద్యం గొలుసు దుకాణాలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొత్తవలస ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఎస్సై వివన్ రాజు హెచ్చరించారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సిఐ రాజశేఖర్ నాయుడు ఆదేశాల మేరకు మండలంలో వున్న దాబాలను,కిరాణా షాపులను,బడ్డీ కొట్టులను, ఎస్సై రాజు సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాబాలలో మద్యం అమ్మకాలు జరిపిన త్రాగడానికి అనుమతించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు దాబాలో నోటీసులు అందించామన్నారు. ఏ షాపు నుండైనా మద్యం దుకాణాలకు మద్యం సరఫరా చేస్తే ఆ షాపును జాతపరిచి కేసులు నమోదు చేస్తామన్నారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, మద్యం తొక్కనాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అనుమతులు ఉంటే తప్పా మద్యం షాపు పక్కన మద్యం తాగడానికి అనుమతులు ఇస్తే చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ హెచ్ సి టిపిపి ప్రసాదు, పిసి బి.హరికిరణ్ పాల్గొన్నారు.

పౌర హక్కుల పై అవగాహన సదస్సు



విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని కాలం రాజుపేట గ్రామంలో శుక్రవారం జరిగిన పౌర హక్కుల అవగాహన సదస్సుకు విజయనగరం గ్రామీణ సాంఘిక సంక్షేమ అధికారి స్వరూపారాణి హాజరై ఆమె మాట్లాడుతూ ప్రజలకు పౌర హక్కుల పై అవగాహన కల్పించిన ఆవశ్యకత గూర్చి తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించాలని పేదల కోసం ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె అప్పలరాజు మరియు సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాజాం అంబేద్కర్ జంక్షన్‌లో "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం"

అమరవీరులకు నివాళిగా క్యాండిల్ ర్యాలీ

విశాలాంధ్ర-రాజాం: దేశ ప్రజల రక్షణ కోసం కర్తవ్య నిష్ఠతో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడానికి రాజాం పట్టణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం" ను పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం లిలి6.30గం.లిలిలకు అంబేద్కర్ జంక్షన్ వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజాం సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ నేతృత్వం వహించారు. పోలీస్ సిబ్బందితో పాటు ప్రజలు, మీడియా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చేతుల్లో కొవ్వొత్తులు వెలిగిస్తూ, అమరవీరుల సేవలను స్మరిస్తూ ర్యాలీ అంబేద్కర్ జంక్షన్ నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన మార్గాల్లో సాగింది.కార్యక్రమంలో మాట్లాడుతూ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. "దేశ శాంతి భద్రతల కోసం కర్తవ్యంలో ఉన్న సమయంలో ఎన్నోమంది పోలీసు సిబ్బంది తమ ప్రాణాలు త్యాగం చేస్తున్నారు. వారి త్యాగం వల్లే సమాజం సురక్షితం. అమరవీరులను స్మరించడం మన బాధ్యత మాత్రమే కాదు, మన ఋణం కూడా." అని అన్నారు. సీఐ మరింతగా పేర్కొంటూ "ప్రజల రక్షణ కోసం పోలీసు డిపార్ట్‌మెంట్ 24 గంటలు అప్రమత్తంగా ఉంటుంది. అమరవీరుల త్యాగాన్ని గుర్తుంచుకోవడం ద్వారా కొత్త తరానికి దేశ సేవ పట్ల ప్రేరణ లభిస్తుంది." అని చెప్పారు.తరువాత అమరవీరుల స్మారకార్థం రెండు నిమిషాల నిశ్శబ్దం పాటించారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మీడియా మిత్రులు, పౌరసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ముగించారు. ..

ఇంచార్జ్ ఈవోపీఆర్డిగా జనార్ధన్



విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం మండల ఇన్చార్జ్ ఈవో పిఆర్డిగా స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి జనార్ధన రావును ప్రభుత్వం నియమించింది. పూర్తి అదనపు బాధ్యతలు ను ఇకనుంచి జనార్ధన్ రావు ఈ విధులను నిర్వహిస్తారు. ప్రస్తుతం ఇంతవరకు పనిచేసిన సుగుణాకర్ రావు ను సీతానగరం ఎంపీడీవోగా పదోన్నతి కల్పిస్తూ నియమించిన విషయం తెలిసిందే.

జిసిఎస్ఆర్ కళాశాలలో "ఐక్యత ప్రదర్శన" దినోత్సవం

విశాలాంధ్ర-రాజాం: భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని, స్థానిక జి సి ఎస్ ఆర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులతో కలిసి "యూనిటీ మార్చ్" (ఐక్యత ప్రదర్శన) నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. పురుషోత్తం రావు మాట్లాడుతూ "సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం నిండా ఐక్యత, సమగ్రత, సుహృద్భావం ఉన్నాయి. ఆయనను మనం 'భారత ఐక్యత శిల్పి'గా స్మరించుకుంటాము. మన భాష, మతం, జాతి ఏమిటి అయినా, మనమందరం భారతీయులమే అన్న భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి. మీరు భవిష్యత్ నాయకులు. దేశం మీ మీద ఆశలు పెట్టుకుంది. దేశ ఔన్నత్యం కోసం క్రమశిక్షణతో, పరస్పర గౌరవంతో ముందుకు సాగండి ు అదే పటేల్ ఆశయం" అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ చిరికి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను తర్వాత రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డా.కె. తేజేశ్వరరావు



విశాలాంధ్ర-వేపాడ:మంత తుఫాను ప్రభావంతో పలు ప్రాంతాల్లో వరి పంటలు నష్టపోయిన నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ పరిశోధన కేంద్రం, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.తేజేశ్వరరావు సూచించారు. తుఫాను తర్వాత పొలంలో నిలిచిన నీటిని తక్షణమే బయటకు పంపించి, పంటను రక్షించుకోవడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. పొలాల్లో పడిపోయిన దుబ్బులను వెంటనే లేపి కట్టలుగా కట్టడం ద్వారా గింజలు రంగు మారకుండా,విరిగిపోకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.నీరు తీసివేసిన వెంటనే లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా రెండు గ్రాముల కార్బెండిజం మాంకోజెబ్ మిశ్రమాన్ని పిచికారీ చేయడం ద్వారా శిలీంధ్ర వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు.తుఫాను ప్రభావిత పంటలకు పోషకాలు అందించడంలో భాగంగా ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయడం మంచిదని తెలిపారు.కోతకు సిద్ధమైన పొలాల్లో గింజలు మొలకెత్తకుండా నివారించడానికి 5 శాతం ఉప్పు ద్రావణం (ఒక లీటరు నీటికి 50 గ్రాముల ఉప్పు) పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.కోత అనంతరం తడిసిన ధాన్యాన్ని రెండు రోజులపాటు ఎండలో బాగా ఆరబెట్టడం ద్వారా ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా కాపాడవచ్చని వివరించారు. తుఫాను తర్వాత తేమ శాతం పెరిగి తెగుళ్లు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు పొలాలను క్రమం తప్పకుండా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ స్వాతి, వి.ఏ.ఏ అక్కునాయుడు, వి.ఏ.ఏ తేజ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రత, సమైఖ్యత, అంతర్గత భద్రతకు పునాది వేసిన మహనీయుడు : మంత్రి కొండపల్లి



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రపంచంలో ఏ దేశంలోను లేనటువంటి స్వేచ్ఛా వాతావరణం నేడు భారతదేశంలో ఉందంటే ప్రధాన కారణం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ అక్టోబరు 31న అన్నారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించిన యూనిటీ రన్ కార్యక్రమంలో రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దేశ నిర్మాణం, సమగ్రత, సమైక్యత, అంతర్గత భద్రతకు ఎంతోపాటుపడి ఎన్నో విషయాల్లో కఠినమైన నిర్ణయాలతో సమగ్ర భారతావనిని నిర్మించిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. ఆ మహా నాయకుడి 150వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన గొప్పతనాన్ని యువతకు, భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈరోజు పోలీస్ ప్రాంగణం నుండి బాలాజీ కూడలి వరకు సమైక్యతా ర్యాలీను నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ - భారతదేశ పౌరుడిగా గర్వంగా చెప్పుకొంటున్నామంటే దానికి కారణం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. వల్లభాయ్ పటేల్ చేసిన త్యాగాలు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ధృడ సంకల్పంతో ఆయన తీసుకున్న నిర్ణయాలు కారణంగా ప్రజల్లో ఆయన సర్దార్, ఉక్కుమనిషిగానిలిచారన్నారు.విజయనగరం శాసన సభ్యురాలు అదితి గజపతి రాజు మాట్లాడుతూ - జమ్మూ కాశ్మీర్, హైదరాబాద్, జునాఘడ్ సంస్థానాలను తన రాజనీతితో చాకచక్యంగా భారతావనిలో విలీనం చేసిన మహనీయుడని అన్నారు. ఎన్నివ్యతిరేకతలు వచ్చినా భారత దేశం మొత్తం ఒకే పరిపాలనా వ్యవస్థ ఉండాలని సంకల్పించి ఇండియన్ అడ్మినిస్ట్రేషన్సర్వీసెస్ ను రూపకల్పన చేసి గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని తెలిపారు. అనంతరం, ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు దేశ ఐక్యత, సమగ్రతకు, అంతర్గత భద్రతకు కట్టుబడి ఉంటామని, సమైఖ్యతతో మెలిగి, భారత దేశ అభివృద్ధిలోభాగస్వామ్యులు అవుతామని ప్రతిజ్ఞ చేసారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు మత్తు, మాదక ద్రవ్యాలకు దూరం ఉంటామని, డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా విజయనగరంనుతీర్చిదిద్దుతామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమ నిర్వహణలో భాగంగా ప్రజల్లో దేశభక్తిని పెంపొదించేందుకు నిర్వహించిన పలు సాంస్కృతికకార్యక్రమాలు ఆహ్వానితులను ఆకట్టుకున్నాయి. యూనిటీ మార్చ్ సెల్ఫీ పాయింట్ లో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, ఎస్పీ ఫోటోలు దిగారు. పోలీస్ శిక్షణా కళాశాల ప్రాంగణం లో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి మనంగా నివాళులు అర్పించారు. అనంతరం, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జెండా ఊపి, సమైక్యతా ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, పీటీసీ ప్రిన్సిపాల్ రామచంద్రరాజు, కూటమి నాయకులు రాజేష్ వర్మ, పాలవలస యశస్వి,అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, ఈ.కోటిరెడ్డి, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఇతర పోలీసు అధికారులు, మై భారత్ జిల్లా యువజన సమన్వయ కర్త ప్రేమ్ భరత్ కుమార్, రెడ్ క్రాస్ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, పెద్ద సంఖ్యలో పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సాథీ సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ ఎస్పీ ఆర్.దామోదర్



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం 2వ పట్టణ ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రత్యేకంగా రూపొందించినసాథీ" సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ పోస్టరును జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జిల్లా పోలీసు కార్యాలయంలో అక్టోబరు 31న ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసే ఉద్దేశ్యంతో 2వ పట్టణ పోలీసులు ప్రత్యేకంగా రూపొందించిన 'సాథీ' వెబ్సైట్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ ఆవిష్కరించామన్నారు. ప్రజలకు పోలీసు సేవలను చేరువ చేసేందుకు ప్రత్యేకంగా 'సాథీ' ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, అరట్టై, వాట్సాప్ సోషల్ మీడియా అకౌంట్స్ ను ప్రారంభించామన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎక్కువగా సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ ను వినియోగిస్తున్నందున పోలీసు సేవలను మరింత చేరువ చేస్తున్నామన్నారు. పోలీసులు చేసిన సేవా కార్యక్రమాలను, ప్రజలకు అందించాల్సిన ముఖ్యమైన సమాచారంను, వివిధ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ ను వినియోగిస్తామన్నారు. ప్రజలు విజయనగరం 2వ పట్టణ పోలీసులు రూపొందించిన "సాథి" సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ అనుసరించడం ద్వారా 2వ పట్టణ పోలీసులు చేపట్టే అవగాహన కార్యక్రమాలు, సలహాలు, సూచనలు, హెచ్చరికలు, చట్టాల వలన కలిగే ప్రయోజనాలు ప్రజలు సులువుగా తెలుసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా ప్రజలు వారి యొక్క సమస్యలు, విలువైన సలహాలను, సూచనలను ఈ పోర్టల్ ద్వారా 2వ పట్టణపోలీసులకు ఇంటి వద్ద నుండే నేరుగా చెప్పుకోవచ్చునన్నారు. ఈ పోర్టల్ను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తుంటారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి వినూత్నమైన కార్యక్రమం చేపట్టిన విజయనగరం 2వ పట్టణ సి.ఐ. టి.శ్రీనివాసరావును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే తరహాలో జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లను త్వరలో సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ ను ప్రారంభించి, పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సి.ఐ. ఎ.వి.లీలారావు, మహిళా పోలీసు స్టేషన్ సిఐ ఇ.నరసింహమూర్తి పాల్గొన్నారు. ..